# మీడియా నోట్

## విద్యుత్ అవినీతి - నింగినంటుతున్న కరెంటు బిల్లులు

తిరుపతి, 24 అక్టోబర్ 2025 4:00 PM

**సమావేశంలో పాల్గొన్న వారు:**

| **Invitee** | **Organisation** |
|---|---|
| A.B. Venkateswara Rao | Centre for Liberty |
| Nalamotu Chakravarthy | Centre for Liberty |
| Tunga Laxminarayana | Alochanaparula Vedika |
| Bhavani Prasad | Farmers Association |
| Ramanaidu | CPI State Executive |
| Kandada Murali | CPM / CITU |
| Murali | CPI Distr. Secretary |
| Nagaraj | CPM District Secretary |
| HariKrishna | CPI ML - New Democracy, District Secretary |
| Devendar Reddy | Retd Engineer |
| Suresh Nalagampalli | Seemandhra Students Welfare Federation |
| Dr. Babu Singiri | Civil Society |
| Anjaiah | BSP |
| Nagesh Aam Admi Party | Aam Admi Party |
| Koppolu Ramarao | Loksatta |

ముందుగా నల్లమోతు ఆంధ్ర ప్రదేశ్ లో జరుగుతున్న అవినీతి మీద మల్టీ మీడియా ప్రెసెంటేషన్ ఇచ్చారు.

**స్పీకర్ 1: నలమోతు చక్రవర్తి**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో కనీవినీ ఎరుగని అవినీతి జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వం ప్రస్తుత టీడీపీ-కూటమి ప్రభుత్వం ఈ స్కాంలో భాగస్వాములు. ఈ అవినీతిని పూర్తి ఆధారాలతో ఈ రోజు మీడియా మిత్రుల ముందు ఉంచుతున్నాము. రాష్ట్ర ప్రజలు ఏ విధంగా ఈ దోపిడీ జరుగుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజల కరెంట్ బిల్లులు నింగినంటటానికి ఇదొక కారణం.

ప్రభుత్వం కొనే 25KVA ట్రాన్స్ఫార్మర్లను ఈ అవినీతి భాగోతం ఎట్లా జరుగుతుందో చూపటానికి ఎంచుకున్నాం. ఈ అన్యాయం ఐదు స్టెప్పులలో జరుగుతుంది.

**మొదటి స్టెప్పు**: కరెంట్ పరికరాలు సరఫరా చేసే కంపెనీలు చాలా సార్లు ఐదు నుంచి పది సంవత్సరాల వారంటీ ఇస్తాయి. వారంటీ ఇచ్చిన కంపెనీ కొద్ది సంవత్సరాల తరువాత మొఖం చాటేసి వారంటీ కింద అందించాల్సిన సేవలు అందించకపోతే పరిస్థితి ఏంటి? అందుకే దేశవ్యాప్తంగా ప్రభుత్వ డిస్కామ్-లు మొత్తం వారంటీ పీరియడ్-కి బ్యాంక్ గారంటీ అడుగుతాయి. గత వైసీపీ ప్రభుత్వం 20 కోట్ల బ్యాంక్ గారంటీ ఇస్తే, ఎంతైనా వ్యాపారం చేసుకోవచ్చు అని టెండర్లలో సవరణ తీసుకొచ్చింది. 90 వేల కోట్ల రూపాయల కాంట్రాక్టులు షిరిడీ సాయికి ఇచ్చినట్లు పత్రికలు పతాక శీర్షికలు రాశాయి. షిరిడీ సాయి వేల కోట్ల రూపాయల గారంటీ ఇచ్చే అవసరం లేకుండా 20 కోట్ల బ్యాంక్ గారంటీతో పదుల వేల కోట్ల రూపాయల వ్యాపారం చేసే వెసులుబాటు కల్పించింది గత వైసీపీ ప్రభుత్వం. ఈ కంపెనీలు భవిష్యత్తులో ఆర్థికంగా క్షీణిస్తే, ప్రభుత్వం, ప్రజలు అపారంగా నష్టపోతారు. గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక వెసులుబాట్లను ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోంది.

**రెండవ స్టెప్పు**: తమ దాయాది కంపెనీ షిరిడీ సాయికి పోటీ లేకుండా, టెండర్లలో కొత్త కంపెనీలు, చిన్న మధ్య తరహా కంపెనీలు, జాతీయ కంపెనీలు లేకుండా చెయ్యడానికి వైసీపీ జమానాలో ఎన్నో వింత కండిషన్స్ పెట్టారు. జాతీయ కంపెనీకి టెండర్ ఇస్తే, అందులో సగం స్థానిక కంపెనీకి ఇవ్వాలి అని ఆంక్ష పెట్టారు. పరికరాలు సప్లై చేసే కంపెనీలలో MNC స్థాయిలో ఫైనాన్స్, మార్కెటింగ్, సేల్స్, హ్యూమన్ రిసోర్సెస్ వంటి పది డిపార్ట్మెంట్లు ఉండాలన్నారు. దీనితో చిన్న తరహా పరిశ్రమలు పోటీ నుంచి అవుట్. ట్రాన్స్ఫార్మర్లలో వాడే పార్టులు బయట నుంచి కొనొద్దు, కంపెనీనే తయారు చెయ్యాలి అన్నారు. కారు నాణ్యత చూసి కొంటాం కానీ పార్టులన్నీ కారు కంపెనీనే చెయ్యాలని అడుగుతామా. ఈ దెబ్బకి మధ్య తరహా పరిశ్రమలు పోటీ నుంచి తొలిగిపోతే, మిగిలింది షిరిడీ సాయి, తోషిబా అనే రెండు కంపెనీలు. ఈ రెంటిలో కూడా 90% వ్యాపారం ఒక్క షిరిడీ సాయికే కట్టబెట్టాయి వైసీపీ టీడీపీ-కూటమి ప్రభుత్వాలు. రెండు ప్రభుత్వాలు కూడా ఈ పోటీ తొలగింపు ఆంక్షలను అట్లాగే కొనసాగిస్తున్నాయి.

**మూడవ స్టెప్పు**: పోటీ నుంచి అందరినీ తప్పించిన తరువాత, దోపిడీ ధరలకు తెర లేపాయి ప్రభుత్వ సంస్థలు. తెలంగాణ రాష్ట్రం 25KVA ట్రాన్స్ఫార్మర్ రూ. 87,791 కొంటె, ఛత్తీస్గఢ్ రూ. 75,496, ఉత్తర్ ప్రదేశ్ రూ. 73,101 కొంటే, ఆంధ్ర ప్రదేశ్-లో గత వైసీపీ ప్రభుత్వం రూ. 1,19,073 కొన్నది. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 1,19,899 కి కొంటోంది. ఇవే దోపిడీ రేట్లనుకుంటే, వ్యవసాయానికి అవసరం లేని 5-స్టార్ 25KVA ట్రాన్స్ఫార్మర్లను ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం రు. 1,40,085 పెట్టి కొంటున్నారు. ప్రజాధనం దోపిడీకి ఇది పరాకాష్ట!

**నాలుగవ స్టెప్పు**: పోటీ లేకుండా, బ్యాంకు గారంటీ లేకుండా, దేశంలోనే అత్యధిక ధరలు చెల్లించినా సరిపోలేదు. చివరికి పరికరాల ఇన్స్పెక్షన్ కూడా తూతూ మంత్రంగా చేస్తున్నాయి ప్రభుత్వాలు. 1000 ట్రాన్స్ఫార్మర్లు షిరిడి సాయి ప్రభుత్వానికి పంపితే, అందులో 100 ట్రాన్స్ఫార్మలను రూల్స్ ప్రకారం 24 రకాల టెస్టులు చెయ్యాలి. ఎంత వేగంగా ఇన్స్పెక్షన్ చేసినా రెండు మూడు రోజులు పడుతుంది. ఇన్స్పెక్షన్ చెయ్యమని ఉత్తరం వచ్చిన రోజే, ఇన్స్పెక్షన్ పూర్తయింది అని సర్టిఫికెట్ ఇచ్చేస్తున్నారు విద్యుత్తు అధికారులు.

**ఐదవ స్టెప్పు**: ట్రాన్స్ఫార్మర్ల EEL రేటింగ్, మన ఏసీ ఫ్రిడ్జ్‌ల స్టార్ రేటింగ్ లాంటిది. ప్రభుత్వం లక్ష నలభై వేల రూపాయలు పెట్టి EEL-V ట్రాన్స్ఫార్మర్లు కొంటే, మరి షిరిడీ సాయి EEL-V ట్రాన్స్ఫార్మర్లు సప్లై చేస్తుందా? Purchase Orderలు, ఇన్స్పెక్షన్ రిపోర్టులు చూస్తే, లేదు EEL-III అని సూచిస్తున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన టెండర్లలో EEL-V సరఫరా చెయ్యాలని స్పష్టంగా ఉంది.

ఈ విధంగా గత వైసీపీ ప్రభుత్వం, 40 కోట్ల రూపాయల ఎలెక్టోరల్ బాండ్స్ షిరిడీ సాయి నుంచి పొందిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ ఒక్క కంపెనీ నుంచి పదుల వేల కోట్ల రూపాయల విద్యుత్ పరికరాలను దేశంలో ఎక్కడా లేని రేట్లకు కొంటున్నాయి. ఈ అధిక ధరల భారం ప్రజల మీద వేస్తున్నాయి ప్రభుత్వాలు. అందుకే కరంటు బిల్లులు షాక్ కొడుతున్నాయి.

ప్రెసెంటేషన్ తరువాత శ్రీ ఏ. బీ. వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ…

**స్పీకర్ 2: ఏ. బీ. వెంకటేశ్వర రావు**

**(ABV)** మాట్లాడుతూ —

APSPDCL లో జరిగింది, జరుగుతున్నది రెండు ప్రభుత్వాల అవినీతి ప్రేమ కథ
"సంస్కరణలు చేశామని చెప్పుకుంటున్న నాయకులు ఈ రోజు జరుగుతున్న అవినీతికి బాధ్యత తీసుకోవాలి. Transco, Genco, Discom వ్యవస్థల వలన ప్రజలకు ఎటువంటి లాభం లేదు. ERC అనే సంస్థ పూర్తిగా విఫలమైంది. పాతికేళ్ల ERC చరిత్రలో ఒక్క తప్పుని సరిదిద్దిన ఉదాహరణ కూడా లేదు.
అసెంబ్లీలో మంత్రిగారు ERC అనుమతితో 5 కోట్ల పైన కాంట్రాక్టులు చేశామని చెప్పారు — కానీ వాస్తవానికి అనుమతి తీసుకోలేదు.
రాష్ట్రంలో 21 లక్షల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి, వాటిలో 11 లక్షలు APSPDCL పరిధిలో ఉన్నాయి. APSPDCL ఈ రోజు కొన్ని సంస్థల మాఫియా గుప్పిట్లో బంధీ అయింది. APSPDCL దుర్మార్గాలు ఇతర డిస్కామ్స్‌కి కూడా పాకాయి," అన్నారు.

"1200 కోట్ల రూపాయలు చెల్లించి, 11 లక్షల వ్యవసాయ మీటర్లకు allied equipment డబ్బులు చెల్లించారు. ప్రభుత్వం ఒక్క మీటరు కూడా అమర్చలేదు. ఒక్కొక్క మీటర్ 33 వేల రూపాయలు — ఇతర రాష్ట్రాల్లో ఆరేడు వేల రూపాయలు మాత్రమే. అయినా మొత్తం డబ్బులు కట్టేశారు. RDSS కింద 26 వేల ట్రాన్స్‌ఫార్మర్లు ఆర్డర్ చేశారు. 6 వేలు మాత్రమే సరఫరా అయ్యాయి, మిగిలిన 20 వేలు షిరిడీ గోడౌన్లలోనే రెండు నరేళ్లుగా ఉన్నాయి.
జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన దోపిడీని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఈ ప్రభుత్వానికి విద్యుత్ మాఫియాని అడ్డుకునే శక్తి ఉందా?" అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో విద్యుత్ రంగం పూర్తిగా అవినీతి బారినపడిందని సిపిఐ, సిపిఎం నాయకులు మరియు మాజీ ఇంజినీర్లు తీవ్రంగా విమర్శించారు.

**సిపిఐ నాయకుడు రామానాయుడు** మాట్లాడుతూ —
“విద్యుత్ శాఖలో వివిధ పరికరాల కొనుగోళ్లలో భారీ దోపిడీ జరుగుతోంది. 50 శాతం నుండి 100 శాతం వరకు అధిక ధరలకు విద్యుత్ పరికరాలు కొనుగోలు చేస్తున్నారు,” అని అన్నారు.

**సిపిఎం నాయకుడు మురళి** మాట్లాడుతూ —
“విద్యుత్ సమస్య సామాన్యులకు అర్థం కావడం లేదు. విద్యుత్ టవర్లలోనే పెద్ద స్కాం జరిగింది. 1350 కోట్ల రూపాయల విలువైన కోటెడ్ కండక్టర్ స్కాం జరిగింది. SECI–అదానీ ఒప్పందం లక్ష కోట్ల రూపాయలదని చెప్పి జగన్ లడ్డులా దొరికాడని అప్పట్లో విమర్శించిన సీబీన్ గారు, ఈ రోజు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు,” అని వ్యాఖ్యానించారు.

**మాజీ ఇంజినీర్ దేవేందర్ రెడ్డి గారు** — వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరాలో అవినీతి ఉన్నట్లు తెలిపారు.

**తుంగ లక్ష్మీనారాయణ** మాట్లాడుతూ —
“ఈ రోజు రాష్ట్రంలో 13,500 మెగావాట్ల విద్యుత్తు వినియోగం జరుగుతోంది. కానీ 75,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కోసం ఒప్పందాలు కుదుర్చుకున్నారు,” అని చెప్పారు.

“కరేడు indosol కోసం కరేడు భూములు తీసుకునేబదులు  మన్నవరం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో పెట్టవచ్చు కదా” అని అన్నారు.